# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం 12 మార్చి 2024 , పేజీలు 8


## నస్పూర్ పురపాలక సంఘ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్





**నస్పూర్, మార్చి 11, సూర్య మేజర్ న్యూస్:**
నస్పూర్ పురపాలక సంఘ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని, అధికారులు, పాలకవర్గం సభ్యులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన 2023-24 ఆర్థిక సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాలు, 2024-25 ఆర్థిక సంవత్సరపు అంచనా బడ్జెట్ ప్రత్యే సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మున్సిపల్ కమీషనర్ చిట్యాల సతీష్, మున్సిపల్ చైర్పర్సన్ సురిమిల్ల వేణు, వైస్చైర్మన్ గెల్లు రజితతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పురపాలక సంఘాల అభివృద్ధి కొరకు అధికారులు, పాలకవర్గ సభ్యులు అందరు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. 2024-25 వార్షిక అంచనా బడ్జెట్లో 24 కోట్ల 44 లక్షల రూపాయలకు ప్రతిపాదించగా కౌన్సిల్ సభ్యులు ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, జె.ఎ.ఓ. సిహెచ్. అనితాదేవి, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక చర్యలు

### -జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 11 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**
ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన దరఖాస్తుల పరిష్కారం పై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు,కాగజ్ నగర్ ఆర్డిఓ సురేష్ తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వాంకిడి మండలం ఖేడేగావ్ గ్రామానికి చెందిన మడవి శేషు తాను కాగజ్ నగర్ మండలం నారాపూర్ గ్రామ శివారులో కొంత భూమిని కౌలుకు తీసుకొని సాగు చేసుకుంటూ జీవిస్తున్నానని, ఈసారి సొంతంగా భూమిని సాగు చేసుకునేందుకు గోండు ఆదివాసి తెగకు చెందిన తనకు భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ (టి) మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన జమీల్ తనకు ప్రభుత్వం మంజూరు చేసిన అసైన్డ్ లావుని భూమి పొందని, ఇట్టి భూమిలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసేందుకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం కసబ్ వాడి ప్రాంతానికి చెందిన ఈదులవాడ విజయ్ కుమార్ తనకు వాంకిడి మండలం జంబుల్దరి గ్రామ శివారులో భూమి ఉందని, ఒక వ్యక్తి అక్రమంగా ఇట్టి భూమిని తన పేరిట మార్చుకున్నారని, అట్టి పట్టాను రద్దుచేసి తన పేరిట పట్టా పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ పేపర్ మిల్లు పర్మనెంట్ కార్మికుల వర్కర్స్ కమిటీ ప్రతినిధులు తమ దరఖాస్తులో గతంలో 5 సంవత్సరాలు మిల్లు మూతపడి కార్మికులు, వారి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ప్రస్తుతం ఇల్లు తిరిగి ప్రారంభమైనప్పటి నుండి లారీ అసోసియేషన్ ప్రతినిధుల కారణంగా మిల్లు నిర్వహణకు అంతరాయం ఏర్పడుతుందని,ఈ విషయమై స్పందించి కార్మికులను, పేపర్ మిల్లును కాపాడాలని కోరారు. సిర్పూర్ (టి) మండలం డోర్ పల్లి గ్రామానికి చెందిన విలాస్ బొర్కుడే తనకు వారసత్వంగా వచ్చిన భూమిని కుటుంబ సభ్యులు ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఇతరుల పేరిట పట్టా చేశారని, అట్టి పట్టాను రద్దుచేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెజ్జూరు మండలం సోమిని గ్రామానికి చెందిన కమ్మరి ఇస్తారి తాము కథ 70 సంవత్సరాల నుండి వారసత్వంగా సంక్రమించిన భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఒక వ్యక్తి తమ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని దొంగ పట్టా చేయించుకున్నాడని, ఈ విషయమై విచారించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెజ్జూర్ మండలం మర్తిడి గ్రామానికి చెందిన దుర్గం శంకర్ తన కుటుంబానికి అట్రాసిటీ ద్వారా మంజూరు అయిన రెండు పడకగదుల ఇంటిని చెప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెజ్జూర్ మండలం పోతేపల్లి, కాటేపల్లి గ్రామ రైతులు తాము చేవెళ్లలో భూములు కోల్పోయామని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో పొందిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల పురపాలక సంఘ అభివృద్ధికి అందరి సమన్వయంతో కృషి

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,మార్చి11, సూర్య మేజర్ న్యూస్ :**
మంచిర్యాల పురపాలక సంఘ అభివృద్ధికి అధికారులు, పాలకవర్గం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన 2024-25 ఆర్థిక సంవత్సరం సంబంధిత బడ్జెట్ ప్రత్యేక సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మున్సిపల్ కమీషనర్ మారుతిప్రసాద్, మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, వైస్చైర్మన్ నల్ల మహేష్ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పురపాలక సంఘాల అభివృద్ధి కొరకు అధికారులు, పాలకవర్గ సభ్యులు అందరు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. 2024-25 వార్షిక అంచనా బడ్జెట్లో మున్సిపల్ సొంత వనరుల నుండి 32 కోట్ల 91 లక్షల రూపాయల ఆదాయం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి (కాపిటల్) 25 కోట్ల 92 లక్షల రూపాయల ఆదాయం, డిపాజిట్లు 36 లక్షల రూపాయలు కొలుపుకొని మొత్తం అంచనా బడ్జెట్ 59 కోట్ల 19 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ మున్సిపాలిటీ చట్టం-2019 ప్రకారం మొత్తం సాధారణ ఆదాయం నుండి కార్మికుల వేతనాలు, చార్జ్ వ్యయములు, గ్రీన్ బడ్జెట్, ఇతర ఖర్చులు మొత్తం 24 కోట్ల 95 లక్షల రూపాయలు పోగా మిగులు బడ్జెట్ 2 కోట్ల 65 లక్షల రూపాయలు ఉందని, ప్రజా సౌకర్యాల కల్పన కొరకు 32 లక్షల రూపాయలు, వార్డుల వారిగా మిగులు కేటాయించి 4 కోట్ల 98 లక్షల రూపాయలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి వ్యయం (కాపిటల్) 25 కోట్ల 92 లక్షల రూపాయలు, మున్సిపల్ సొంత ఆదాయం నుండి అభివృద్ధి కొరకు 7 కోట్ల 96 లక్షల రూపాయలుగా ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో వివిధ రకాల పన్నులను 100 శాతం వసూలు చేయడంతో ట్రేడ్ లైసెన్సు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మహిళ శక్తి పథకం ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 11 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రిచే చేపట్టనున్న తెలంగాణ మహిళా శక్తి పథకం కార్యక్రమాన్ని విజయవంతం అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షాగౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారం,అదనపుపిడి.రామకృష్ణ, ఆర్‌టిసిడి.ఎం. శ్రీధర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు కోటి రూపాయల వరకు రుణం, బీమా సౌకర్యం అందించడంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా జిల్లా నుండి 15 బస్సులలో బస్సుకు 50 మంది చొప్పున 750 మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను తరలించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని,జిల్లా బ్యానర్లు, ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు, భోజన వసతి కల్పించాలని, ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారితో పాటు ఒక పోలీస్ కానిస్టేబుల్,ఆశ వర్కర్ ఉంటారని,పరేడ్ గ్రౌండ్స్‌లో



ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఒక్కో గ్రామస్థాయి పరిధిలోని సంఘాలకు 1కోటి రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్న తరుణంలో సంఘాల బలోపేతంతో పాటు మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకెళతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి తీవ్రతను తట్టుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఆర్పి ఓసిపి మేనేజర్‌కి వినతిపత్రం అందజేత

**శ్రీరాంపూర్, మార్చ్ 11, సూర్య మేజర్ న్యూస్:**

ఎస్ ఆర్ పి, ఓ సి పి లో ఎండాకాలంలో కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్, ఐ ఎన్ టి యు సి శ్రీరాంపూర్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు, ఆదేశాల మేరకు ఎస్ ఆర్ పి ఓ సి పి మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో వేడి తీవ్రత అధికంగా ఉన్నందున ఓసీపీ లో పనిచేస్తున్న కార్మికులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందరికీ తక్షణమే మజ్జిక ప్యాకెట్లు పంపిణీ చేయాలని, ఏప్రిల్ మొదటి వారం నుండి ప్రతి కార్మికునికి రెండు మజ్జిక ప్యాకెట్లు ఇవ్వాలని మార్చి మొదటి వారంలోని ఎండల తీవ్రత ఎక్కువగా పెరిగినందుకు కార్మికుల ఆరోగ్య సంరక్షణ దృష్టిలో పెట్టుకొని యాజమాన్యం వెంటనే చర్యలు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని ఐ ఎన్ టి యు సి గా డిమాండ్ చేస్తున్నాము అని, ముఖ్యంగా ఎయిర్ కూలర్లు, క్వారీలో షెల్టర్లలో చల్లటి మంచి నీరు, సౌకర్యం ఏర్పాటు చేయాలనీ హేమ్మ సెక్షన్‌లో క్లాత్ టెంట్లు, డంపర్లకు శావల్లకు,( ల్యాడర్స్ ) హ్యాండిల్స్ కు క్లాత్ చుట్టి ఎక్కినప్పుడు దిగినప్పుడు చేతులు కాలకుండా ఏర్పాటు చేయాలని, ఏప్రిల్ నెలలో ఉష్ణోగ్రతలు పెరిగి ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది, కావున ఏప్రిల్ నెల నుండి వర్షాకాలం మొదలయ్యే వరకు ఉ! 6 గం ల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు తిరిగి, సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 11 గంటల వరకు తక్షణమే పని వేళలుగా మార్చాలని క్వారీలో వివిధ పనులు చేస్తున్న సర్వే సిబ్బందికి, బ్లాస్టింగ్ సిబ్బందికి భోజన విరామం కంటిన్యూ చేస్తూ ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వర్షాకాలం ప్రారంభం అయ్యేవరకు అవకాశం కల్పించాలని అలాగే క్వారీలో దుమ్ము దూలిని అరికట్టడానికి నూతన వాటర్ ట్యాంక్ వాహనాలు తెప్పించి తడి ఆరకుండా స్ప్రే చేపించాలని క్యాంటీన్ లో రెస్ట్ హాల్లో ఏసీ లు ఏర్పాటు చేయాలని, కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రయోజనాల రీత్యా పైన తెలుపబడిన సమస్యలను యాజమాన్యం స్పందించి తక్షణమే పరిష్కారం చేయాలని, ఎస్ ర్ పి ఓసీపీ మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రం ఇచ్చినవారు ఐ ఎన్ టి యు సి ఏరియా కార్యదర్శి శీలం చిన్నయ్య , ఫిట్ సెక్రెటరీ బి జాన్సన్, సెంట్రల్ సెక్రెటరీ కాల్వ శ్రీను,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం సుధాకర్, షిఫ్ట్ సెక్రటరీలు రాజశేఖర్, కే శ్రీను, లక్ష్మణ్, రమేష్ లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# సిరికొండ మండల కేంద్రంలో అదిలాబాద్ పార్లమెంటు అభ్యర్థి సుగుణక్క



**సిరికొండ మార్చి 10 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం విలేకరులతో సమావేశం నిర్వహించారు . సుగుణక్క మాట్లాడుతూ అదిలాబాద్ పార్లమెంటు నుండి మొదటి మహిళా అభ్యర్థిగా ఆదరిస్తే గల్లి నుంచి డిల్లీ వరకు సిరికొండ మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేయబోతున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎన్నికల్లో సహకరించాలని అన్నారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, మహిళా అద్యక్షుడు హరిత, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు ప్రవీణ్, మాధవ్ పటేల్ రామారావు, మార్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొల్లమాడలో కన్నులపండుగగా మల్లన్న మహా జాతర మహోత్సవం

**నర్సాపూర్ -జి,మార్చి11,సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం అయినా నర్సాపూర్ జి మండంలోని గొల్లమాడ గ్రామంలో సోమవారం రోజున గ్రామంలోని అడవిలో కొలువై వున్నా బండకింది రాతి గిరాల మల్లన్న అతి పురాతనమైనటువంటి పదవ దశబ్దనికి చెందినది అని పలుకు ఈ ఆలయాన్ని చోళరాజులు నిర్మించారాని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇక్కడ ఆలయంలో ఉన్నా రాతి గిరాల మల్లన్నకు శివరాత్రి అయినా నాల్గవ రోజున (అనగా నెలవంక కనిపించిన రోజున ) జాతర నిర్వహిస్తామని ఆలయ కమిటీ తెలిపారు. ఆలయంలో కొలువైన మల్లన్న దేవునికి గ్రామస్తులు భక్తులు అంబళ్ళు నెత్తిన పెట్టుకొని ఊర్లో నుండీ ఊరేగింపు గా బయలుదేరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్వదినన్ని మండల నలుమూలల నుండి మల్లన్న భక్తులు హాజరై ఆలయ ప్రాంగణం అంత భక్తుల కిటకిటలతో ప్రాంతం అంత కిక్కిరసిపోయింది. ఆయా గ్రామాలనుండి వచ్చిన భక్తజనం రాత్రి అంత జాగారలతో భజన కార్యక్రమాలతో ఆలయ ప్రాంతం అంత పూర్తిగా మల్లన్న నమస్మార్నాలతో నిండి పోయి మార్మరోగింది. ఆలయానికి వచ్చిన భక్తులకు మల్లన్న స్వామి తీర్థ ప్రసాదలను అందజేశారు. తదానంతరం సాయంత్రం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండ అన్ని ఏర్పాట్లు చేశాం. అని ఆలయాకమిటీ తెలిపింది. ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలు ఇలానే ఉంటాయని రాత్రి సమయం లో దుందాం ఆర్కెస్ట్రా ప్రోగ్రాం రేలారే రేలా సింగర్ రవి,దూందం సింగర్ తోట లక్ష్మణ్‌తో ఆటపాటలతో ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# తలమడుగును అన్నివిధాల అభివృద్ధి చేస్తాం...ఎమ్మెల్యే





**తలమడుగు,మార్చి11,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. తలమడుగు మండలంలోని ఖోడాధ్ గ్రామంలో గల జెడ్పిసిస్ పాఠశాలలు సైన్స్ ల్యాబ్ గదుల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం అదే గ్రామంలో కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను అందజేశారు. జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలు ఏవైనా కలిసిమెలిసి ఉంటూ ప్రజలకు వెన్నంటే ప్రజాప్రతినిధులుగా ఉంటామని అన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం గత ప్రభుత్వంలో తేవడం చాలా సంతోషమని అన్నారు త్వరలో లక్షతోపాటు బంగారాన్ని కూడా మహిళ బిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించనిందని అన్నారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని నమ్ముకున్న కార్యకర్తలకు ఈ మండల ప్రజలకు ఎప్పుడు తోడుగా ఉంటానని అన్నారు. ఖోడద్ గ్రామం నుంచి కజ్జర్ల గ్రామం వరకు రోడ్డు త్వరలో వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్ మోహన్, జడ్పిటిసి గొక గణేష్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆనందరావు, ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్, నాయకులు వెంకటేష్ కేదరేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి గంగాధర్ ప్రకాష్ అభిరామ్ రెడ్డి రంజిత్ రెడ్డి రమాకాంత్ దేవరావు సురేందర్ రెడ్డి రామ్ కిషన్ కమలాకర్ లబ్ధిదారులు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు ఉన్నారు.

## ఈ నెల 16న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కొరకు న్యాయాధికారుల నియామకం

### - సీనియర్ సివిల్ జడ్జ్ కె. యువరాజు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 11 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

రాజీ మార్గాన కేసుల పరిష్కారం కొరకు ఈ నెల 16న జిల్లా కేంద్రంలోని న్యాయస్థానంలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహణ కొరకు న్యాయాధికారులు, లోక్ అదాలత్ సభ్యులను నియమించడం జరిగిందని సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. యువరాజ ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జ్ కం అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ కోర్ట్ లకు సంబంధించిన సివిల్, క్రిమినల్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్ట్ చెందిన అన్ని రకాల కేసుల కొరకు న్యాయాధికారిగా సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. యువరాజ, లోక్ అదాలత్ సభ్యులుగా ధీరజ్ భౌమిక్, ఎం. చరణ్ తేజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లకు సంబంధించిన సివిల్, క్రిమినల్, కాంపౌండబుల్, ఎక్సైజ్, డ్రంకన్ డ్రైవ్, పెట్టి కేసుల పరిష్కారం కొరకు న్యాయాధికారిగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, జె. అనంతలక్ష్మి, లోక్ అదాలత్ సభ్యులుగా కె. కిషోర్, జె. విద్యాసాగర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు.

## ఆ భూములు మాకే ఇవ్వాలి

### - నచ్చన్ ఎల్లపూర్ ఆదివాసి గిరిజనులు



**కడెం,మార్చి 11, సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ గ్రామ శివారులో గల అటవీ భూమిలో మైసంపేట్,రాంపూర్ గ్రామాల పునరావాసితుల కొరకు అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారులు వ్యవసాయ భూమికి కొలతలు తీస్తుండగ, నచ్చన్ ఎల్లాపూర్ ఆదివాసి గిరిజనులు అటవీ అధికారులను అడ్డుకున్నారు. ఖానాపూర్ డివిజనల్ అటవీ శాఖ అధికారి భవాని శంకర్,సిఐ మోహన్ గిరిజనులతో వారు చర్చలు జరిపారు. గతంలో సంబంధిత భూమినీ చదును చేసుకొని వ్యవసాయం సాగు చేశామని, సంబంధిత భూమిపై కేసులు కూడ తమపై నమోదయ్యాయనీ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. అట్టి భూమిని తమకే కేటాయించాలని గిరిజనులు డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా తాత్కాలికంగ భూముల కొలతలకు గిరిజనులు ఒప్పుకున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి రాథోడ్ సుదర్శన్,ఎమ్మార్వో సుజాత, ఎఫ్ఆర్ఓలు అనిత,వినాయక్,రామకృష్ణ రావ్,డిఆర్ఓలు సిద్ధార్థ,ప్రకాష్ మండల రెవెన్యూ అధికారులు,పోలీసులు, అటవీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జనసమితి పార్లమెంట్ సమావేశాన్ని విజయవంతం చేయండి

**కడెం,మార్చి 11, సూర్య మేజర్ న్యూస్:**



నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్లో ఈనెల 15వ తేదీన నిర్వహించే తెలంగాణ జనసమితి పార్లమెంటు సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి నిర్మల్ జిల్లా అధ్యక్షులు కడపత్రి తిలక్ రావు పిలుపునిచ్చారు. సోమవారం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు ఈనెల 15వ తేదీన కడెం హరిత రిసార్ట్స్లో నిర్వహించే పార్లమెంటరీ సమావేశంలో టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం,ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా టీజేఎస్ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు మేధావులు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**బోథ్ టౌన్,మార్చ్ 11,సూర్య మెజర్ న్యూస్**

ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రకారం, మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం,500 రూపాయల కే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు లాంటి పథకాలను అమలు చేసి మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ బోథ్ నియోజకవర్గ కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ షేక్ రజియా బేగమ్ మహిళలతో కలిసి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ హామీని నెరవేరుస్తుందని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అధికారం కోల్పోయిన బాధతో బిఆర్ఎస్ వాళ్ళు పూటకో మాట మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఏద్దేవా చేశారు. నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ఇంచార్జి మంత్రి సీతక్క మద్దతుతో నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని,రాబోయే పార్లమెంట్ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ పార్టీ ఉండదని అన్నారు.అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ ఎంపీని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నేరడిగొండ,మార్చ్ 11,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో సోమవారం షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ ఏ సమస్యలు ఉన్న ముఖాముఖి వచ్చి చెప్పాలి అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంతోష్ రెడ్డి ఎంపీపీ రాథోడ్ సజన్,వి డి సి సభ్యులు ఏ.రవీందర్ రెడ్డి నానక్ సింగ్ టిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.



## సింగరేణి ఆధ్వర్యంలో

# రక్తదాన శిబిరం

**శ్రీరాంపూర్, మార్చ్ 11, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న యువఉద్యోగులు సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ఉద్యోగులకు శ్రీరాంపూర్ జీఎం ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జీఎం బి సంజీవరెడ్డి మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ప్రతి ఒక ఉద్యోగి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల సింగరేణి సంస్థ పేరు ప్రఖ్యాతులు గడిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, ఎస్ ఓ టు జి ఎం పురుషోత్తం రెడ్డి, శ్రీరాంపూర్ ఎం వి టి సి మేనేజర్ వెంకట రామారావు, డిప్యూటీ సీఎంఓ రమేష్ బాబు, డాక్టర్ లోకనాథ్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# శాంతియుత వాతావరణములో రంజాన్ పండుగను జరుపుకోవాలి అదనపు పాలనాధికారి శ్యామలాదేవి





**ఆదిలాబాద్ మార్చి 11 సూర్య మేజర్ న్యూస్**

జెడ్పి సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన రంజాన్ పండుగ సందర్భంగా రేపటినుండి ప్రారంభం కానున్న రంజాన్ ఉపవాస దీక్షలను పురస్కరించుకొని అదనపు పాలనాధికారి శ్యామల దేవి, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ , ఎస్ డిపీఓ జీవన్ రెడ్డి, ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మైనారిటీ అధికారి రాథోడ్ రమేష్‌తో కలిసి ముస్లిమ్ మత పెద్దలు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంజాన్ ఉపవాస దీక్షలను శాంతియుతంగా పండగ వాతావరణం లో జరుపుకోవాలని అన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష సమయంలో మసీదుల వద్ద పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ పనులు చేయాలని, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులను, వీధి దీపాలు వెలిగేలా చూడాలనీ మున్సిపల్ అధికారులను, ట్రాఫిక్ శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా చూడాలని పోలీస్ అధికారులను. అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులను విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని ట్రాన్స్కో అధికారులను నైట్ మార్కెట్లు ఫ్రూట్స్ వెజిటేబుల్స్ మార్కెట్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపవాస దీక్షలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ శాఖ దృష్టికి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా పోలీస్ శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని ఏ ఎస్ డి ఎస్ పి జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న మహాశివరాత్రి వేడుకలు

**కుబీర్,మార్చ్ 11,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం పార్డి(బి)గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయం గత ఐదు రోజులుగా మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మొదటి రోజు శివరాత్రి సందర్భంగా ఆలయంలో జాగరణ కార్యక్రమం,2వ రోజున శివపార్వతుల కళ్యాణం,3 వ రోజున భజన కార్యక్రమాలు,మంగళవారం రాజరాజేశ్వర స్వామికి ఇష్టమైన "అంబళ్ళు"కార్యక్రమాన్ని భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తమ నెత్తిన అంబళ్ళ కుండలను పెట్టుకొని స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. ప్రతి సంవత్సరం అంబళ్ళ రోజున దంపతులు ఆలయం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణలు చేసి స్వామివారికి తమ మొక్కులను విన్నవించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఆయనతోపాటుగా మాజి జడ్పీటీసీ రేఖ మోహన్,బోయిడి విట్టల్,ఆలయ చైర్మన్ గంగాధర్, బాసర జెడ్పిటిసి రమేష్,సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ సాప పండరి,తదితరులు పాల్గొన్నారు.



# మెట్లపై నుంచి పడి వ్యక్తి మృతి

**వాంకిడి, మార్చి 11,సూర్య మేజర్ న్యూస్,**



సాగర్ ( ఫైల్ ఫోటో )

మండలంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన పెందూర్ శేఖర్ మెట్లపై నుంచి పడి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం ఇంద్రానగర్ కాలనీకి చెందిన పెందూర్ శేఖర్ ప్రైవేటు ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తూ జీవనం గడిపేవాడు. ఆదివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చిన శేఖర్ పక్కనే ఉన్న బాత్రూంకు వెళ్లి ఇంటి లోనికి వెళ్లే క్రమంలో మెట్ల వద్ద తడబడి పడిపోయాడు. దీంతో అతని ఎడమ కణతి. ఛాతిపై బలమైన గాయాలు అయ్యాయి. గమనించిన భార్య పెందూర్ విద్య కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుడికి 7 నెలల బాబు ఉన్నాడు. మృతుడి తండ్రి పెందూర్ సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు.

## ఘనంగా శంకర్ హహాదేవుని జాతర

**- జాతరలో మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు**

**వాంకిడి, మార్చ్ 11,సూర్య మేజర్ న్యూస్,**

మండలంలోని బెండార గ్రామ శివారులో నిర్వహించిన శంకర మహాదేవుని జాతర ఉత్సవంలా జరిగింది. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. బెండార వద్ద వెలసిన శంకరుని ఆలయం వద్ద భక్తుల సందడి నెలకొంది. భక్తులు తోచినంత విరాళాలు అందజేస్తూ మొక్కులు తీర్చుకున్నారు.



# ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్

**శ్రీరాంపూర్, మార్చ్ 11, సూర్య మేజర్ న్యూస్:**

దేశ ప్రధాని నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేయాలని నేను




మోడీ కుటుంబం (ఫిరేక్ బార్ మోడీ సర్కార్) అనే కార్యక్రమాన్ని సి సి కూడలి వద్ద నస్పూర్ పట్టణ అధ్యక్షుడు సత్రం రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్రం రమేష్ మాట్లాడుతూ మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానమంత్రిని చేయాలని నస్పూర్ పట్టణ ప్రజలను కోరుతున్నామని అన్నారు. నరేంద్ర మోడీ దేశానికి చేసిన సేవ సంక్షేమ కార్యక్రమాలను ఆయుష్మాన్ భారత్, ఆర్టికల్ 370 రద్దు, ఉచిత ఆపరేషన్, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, సుకన్య సమృద్ధి, గురించి తెలియజేశారు. రాబోయే పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ రావు, కుర్రె చక్రవర్తి, రణవేణి శ్రీనివాస్, కొండ వెంకటేష్, ఆకుల నరేందర్, మోత కనకయ్య, బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.

## బడ్జెట్ పై మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

**శ్రీరాంపూర్, మార్చ్ 11, సూర్య మేజర్ న్యూస్:**

ఈ ఆర్థిక సంవత్సరపు సవరణ బడ్జెట్ 2024-25 ఆర్థిక సంవత్సరము అంచనా బడ్జెట్ న కు సంబంధించిన బడ్జెట్ ను



ప్రత్యేక సమావేశము సోమవారం రోజున నస్పూర్ పురపాలక కార్యాలయం నందు చైర్ పర్సన్ సురిమిల్ల వేణు , కమీషనర్ చిట్యాల సతీష్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించడము జరిగినది. ఈ సమావేశము నందు జె ఏ ఓ హెచ్ అనితా దేవి బడ్జెట్ ఎజెండాను చదివి వివరించగా కౌన్సిల్ సభ్యులు రూపాయలు. 24.44 కోట్ల గాను 2024-25 ఆర్థిక సం. పు బడ్జెట్ ఏకగ్రీవముగా ఆమోదించినారు. సమావేశములో మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్, జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి.రాహుల్, వైస్ చైర్ పర్సన్ గేళ్ల రజిత కౌన్సిల్ సభ్యులు , కో-ఆప్షన్ సభ్యులు,రెవెన్యూ అధికారి కె సతీష్, మున్సిపల్ సహాయక ఇంజనీర్ డి మధు,టీపీస్ ఆర్ సతీష్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## విద్యార్థులు క్రమశిక్షణతో - లక్ష్యంతో చదవాలి

**కడెం,మార్చి 11, సూర్య మేజర్ న్యూస్:**

కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలోని శాంతినికేతన్ పాఠశాలలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను కుర్ర గంగాధర్ దజ్జు యాదవ్ పంపిణీ చేశారు. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న లింగాపూర్ లోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సుమారు 6700 విలువగల పరీక్ష ప్యాడ్లను, వాటర్ బాటిల్ ,కంపాస్ బాక్సులను ,పెన్నులు ,స్కెచ్ పెన్నులను తన తాత కుర్ర శివయ్య పేరు మీద పంపిణీ చేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో లింగాపూర్ వి డి సి చైర్మన్ కుర్ర భరత్ యాదవ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బొమ్మిడి మహేశ్వర్, ఆలయ ఉపాధ్యక్షులు జరిగాల లక్ష్మణ్, ఉపాధ్యాయుడు గంగారం, యువజన సంఘ నాయకులు ఉప్పులూటి నరేష్, గంగన్న చారి, గుండ రాజు, ముత్తినేని రమేష్, రామగిరి రంజిత్ పాఠశాల కరస్పాండెంట్ గనగోని నిషితా విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ పద్మాకర్ పాల్గొన్నారు.

# తలమడుగులో బీఆర్ఎస్ ఖాళీ అవుతుందా...?

**- అసెంబ్లీ ఎన్నికలకు ముందు కారు లోడ్ ఫుల్ కానీ ఎన్నికల తర్వాత కొంచెం కొంచెం తగ్గుతూ పోతోంది**
**- కొంతమంది నాయకులు నడిపించుకుంటున్నారని మరికొంతమంది నాయకులు కార్యకర్తలు అసంతృప్తి - మండలంలో జోరందుకున్న కాంగ్రెస్ త్వరలో బిఆర్ఎస్ నుంచి బిజెపిలో చేరికలు**




**తలమడుగు,మార్చి11,సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికలకు నగర మోగకముందే తారుమారవుతున్న రాజకీయ సినిమా తలమడుగు మండలంలో ఓ నేత కారు దిగి హస్తంలో చేరితే మరో నేత అదే కారు నుంచి కమలాన్ని






పట్టుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని మండలంలో జోరుగా ప్రచారాలు జరుగుతున్నాయి. బిఆర్ఎస్ పార్టీలో ఒకే సామాజిక వర్గానికి చెందిన నేతలదే నడవడంతో బహుజన ఆదివాసి నేతలు అసంతృప్తితో పక్క పార్టీల వైపు చూపులు స్థానిక ఎమ్మెల్యే పై ఎలాంటి కోపతాపాలు లేవనే చెప్పవచ్చు కానీ ఉద్యమం నుంచి ఉన్నప్పటికీ వాళ్లకు సమానమైన గౌరవం దక్కకపోవడం వల్లే వేరే పార్టీలో చేరడానికి గతంలో ఇతర పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై రంగం సిద్ధం చేసుకున్నట్లు మండలంలో జోరుగానే ప్రచారాలు జరిగాయి. అంతేకాదు అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి తిరిగిన నేతలు కార్యకర్తలు సైతం గత కొన్ని రోజులుగా బిఆర్ఎస్ లో సైలెంట్ గా ఉన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎంతోమంది నాయకులు కార్యకర్తలు సమావేశాలకు హాజరవుతుండే కానీ ఇప్పుడు చూస్తే కొన్ని సమావేశాలకు కొంతమంది నేతలు సైతం ఏదో ఒక సాకు చెప్తున్నారని వాళ్ల పార్టీ నేతలు లోపల అంతర్గత మాటలు యుద్ధం చేసుకున్నట్లు చేసుకుంటున్నారని వినిపిస్తున్నాయి అంతేకాదు ఆ పార్టీలో ఇంకా వర్గ పోరు ఉన్నట్లే కనిపిస్తుంది. బీఆర్ఎస్ వాళ్లున్న గ్రామంలో పార్టీ సమావేశాలు జరిగిన కొంతమంది కిందిస్థాయి నాయకులకు కార్యకర్తలకు సమాచారం ఇవ్వడం లేదని కూడా కొంతమంది అలిగి దూరంగా ఉంటున్నారు. గత కొన్ని రోజుల కిందట కూడా తలమడుగు మండలంలోని కొంతమంది బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు కారు దిగి హస్తం వైపు వెళ్ళిన సంగతి తెలిసిందే. మాజీ ఎంపీ గోడం నగేష్ వర్గం త్వరలో కాశయంలోకి మారడానికి మండలంలోని కొంతమంది సర్పంచులు ముఖ్య నేతలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారని మండలంలో రాజకీయ వర్గాల్లో గట్టిగానే వినబడుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలకు ముందే ఇలా ఉంటే స్థానిక సంస్థల వరకు కారు ఖాళీ అయ్యేటట్టే కనిపిస్తోంది. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బీఆర్ఎస్ పార్టీ కావడంతో పార్టీ నాయకులను కార్యకర్తలను వేరే పార్టీ వైపు వెళ్లకుండా వాళ్లతో సమయం దొరికినప్పుళ్ళ మాట్లాడుతూ వాళ్లకు ధైర్యాన్ని ఇస్తూనే ఉన్నారు. కానీ ఎమ్మెల్యే ఇస్తున్న ధైర్యం చాలడం లేనట్టే కనిపిస్తోంది. ఏదేమైనా తలమడుగు మండలంలో శాసనసభ ఎన్నికలకు ముందున్న గులాబీ ఊపు ప్రస్తుతం అయితే కనిపించడం లేదని చెప్పవచ్చు.

# మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టుతారు
## -ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**భైంసా,మార్చ్ 11,సూర్య మేజర్ న్యూస్**

ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.సోమవారం భైంసాలోని ఎస్.ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో లాభర్థి సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా అసెంబ్లీ స్థాయి వర్క్ షాప్ కార్యక్రమానికి అయన హాజరై మాట్లాడారు.లబ్దిదారులను కలుస్తూ సంక్షేమ పథకాలను వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంటు స్థానాలను గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష ఓట్లు బిజెపి కి కట్టబెట్టారని,పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి లక్షన్నర ఓట్లు తేవడం లక్ష్యంగా పనిచేయాలన్నారు.అనంతరం మండల కమిటీలుగా ఎన్నికైన బాధ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో లాభార్థి సంపర్క్ అభియాన్ పార్లమెంట్ కన్వీనర్ గాలి రవి,మాజీ మున్సిపల్ చైర్మన్ బి.గంగాధర్,నాయకులు సొలంకి భీమ్ రావు, సాళ్లి రమేష్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ముత్యంరెడ్డి,మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల దాహార్తినీ తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించడం శుభపరిణామం
## -ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**భైంసా,మార్చ్ 11,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణానికి చెందిన కాసరోళ్ల ప్రవీణ్(గట్టన్న) భజరంగ్ హెూంనీడ్స్ ఆధ్వర్యంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రవీణ్ ను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఈ సందర్భంగా ప్రవీణ్ను ఎమ్మెల్యే అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే ను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బాజనోళ్ళ గంగాధర్,వైద్యులు కుమార్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ చైర్మెన్ కు వినతి పత్రం

**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 11,సూర్యమేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గ్రీన్ సిటీ కాలనీలో సమస్యలు పరిష్కరించాలంటూ కాలనీకి చెందిన పలువురు మహిళలు మున్సిపల్ చైర్మెన్ రావుల ఉప్పలయ్యకు వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ కాలనీ లో సమస్యలు పేరుకు పోయాయని.వాటిని పట్టించుకున్న నాథుడే కరువయ్యాడనీ తమ కాలనీలో నల్ల నీరు రావడంలేదని,డంప్ యార్డు వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తొలగించాలని,చెత్త సేకరించే మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది కనీసం రెండు రోజులకొకసారి సారైనా రావడం లేదని,రోజుల పేరుకు పోయిన చెత్తను తొలగించడం లేదని పలు సమస్యలు చైర్మెన్ దృష్టికి తీసుకొచ్చారు.కాలనీ పేరుకు పోయిన సమస్యల పై తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని చైర్మెన్ ను కోరగా దీనికి వారి స్పందించి త్వరిత గతిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కాలనీ వాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ సిటీ కాలనీ కి చెందిన మహిళలు శైలజ రావు,స్రవంతి మహేష్ ,ఐలేని శోభ రాణి ,కే స్రవంతి,శశికళ,లక్ష్మి ,గీత,శ్రుతి ,శైలజ పాల్గొన్నారు.



సూర్య



# వేసవిలో నీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవాలి.కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ మార్చి 11 సూర్య మేజర్ న్యూస్**

వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని రాజర్షి షా ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సమ్మ వేసవి యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరాపై ఎంపీడీఓ, ఎంపీఓ, ఆర్ డబ్ల్యుఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎండాకాలంలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హ్యాండ్ పంప్, పుంపు సెట్ రిపేర్లు చేసి వాటి వాడుకలోకి తీసుకురావాలని, మిషన్ భగీరథ లీకేజ్ లను మరమ్మత్తు చేయాలనీ సూచించారు. అవసరమైన చోట కొత్త పైపులు, హౌస్ హోల్డ్ కనెక్షన్ లు అందించి నీరు సరఫరా పూర్తిగా జరిగేటట్లు చూడాలని సూచించారు. భగీరథ నీరు వెళ్ళని చోట ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని అన్నారు.మరమ్మత్తు పనులకు గ్రామపంచాయితీ నిధులను ఉపయోగించాలని, ఎక్కడెక్కడ రిపేర్ అవసరమో. ఆ పనులన్నీ మార్చ్ 31లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డీఓ సాయన్న, సీఈఓ , డిపిఓ శ్రీలత, మిషన్ భగీరథ ఎస్.ఈ సురేష్, మున్సిపల్ కమీషనర్ ఖమర్ అహ్మద్,ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని
# కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవద్దు

**నిర్మల్ మార్చి 11, సూర్య మేజర్ న్యూస్**

టీఆర్ఎస్ మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవద్దంటూ నిర్మల్ మండలం ,మామడ మండలం



,లక్ష్మణ్ చాంద మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేశారు.మంత్రి తన అక్రమ ఆస్తులను కాపాడుకునేందుకే పార్టీలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నాడని అన్నారు..బీఆర్ఎస్ మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరడాన్ని వ్యతిరేకిస్తూ నిర్మల్లోని పలు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక సమావేశాలు చేపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలోకి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని చేర్చుకోవద్దంటూ సమావేశాలు ఏర్పాటు చేసి ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.గతంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పలు పార్టీలు మారాడని,మారని పార్టీలు కేవలం రెండే రెండు ఎంఐఎం, బిజెపిలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. తాను చేసిన భూ ఆక్రమణలు, కబ్జాలు కాపాడుకునేందుకు ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి వెళ్లేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీలోకి చేరిన శ్రీహరిరావును వెన్నుపోటు పొడిచేందుకే మళ్లీ పార్టీలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరే ప్రయత్నాన్ని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఆయనను పార్టీలోకి చేర్చుకోవద్దని విన్నవించారు. పార్టీలోకి చేరుకున్నట్లయితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మనుగడకు ముప్పు వాటిల్లె ప్రమాదం ఉందని తెలిపారు.

# శాంతియుత వాతావరణంలో రంజాన్ మాసాన్ని జరుపుకోవాలి'



**ముధోల్,11మార్చ్.సూర్య మేజర్ న్యూస్**

శాంతియుత వాతావరణంలో రంజాన్ మాసంను జరుపుకోవాలని ముధోల్ సిఐ గుమ్మాడి మల్లేష్ సూచించారు. సోమవారం ముధోల్ పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలు సూచనలు సలహాలు చేశారు. రంజాన్ పండుగ నేపథ్యంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని పటిష్టమైన ఏర్పాట్లు చేస్తామన్నారు.

## జీరో బిల్లుల కోసం బారులు తీరిన లబ్ధిదారులు

**ముధోల్,11మార్చ్,సూర్య. మేజర్ న్యూస్**

200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే వారందరికీ మార్చి నెల నుంచే జీరో బిల్లు వస్తుందని ప్రభు త్వం ప్రకటించినా చాలా మందికి పా త పద్ధతిలోనే బిల్లు వచ్చింది. దీంతో సోమవారం మండల కేంద్రమైన ముధోల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద లబ్ధిదా రులు బారులు తీరారు. ప్రజా పాలన లో లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకు న్న కొందరికే జీరో బిల్లులు వస్తుండగా.. ఈ విషయమై విద్యుత్తు శాఖ సిబ్బం దిని అడిగితే ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి తెలుసని జవాబు ఇచ్చా రు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న కొందరి లబ్ధిదారుల వివరాలు ఆన్లై న్లో లేకపోవడంతో ఆశ్చర్యానికి గుర య్యారు.లబ్ధిదారులకు ప్రజాపాలన దరఖాస్తులు జీరో బిల్లు తదితర విషయాలపై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో నాన ఇబ్బందులు పడుతున్నా మన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ముధోల్ ఎంపీడీవో కార్యాలయంలో జీరో బిల్లు దరఖాస్తు కోసం ఒకే కౌంటర్ ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మరో రెండు కౌంటర్లను ఏర్పాటు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**మంచిర్యాల రూరల్,మార్చి 11,సూర్య మేజర్ న్యూస్.**



భారతీయ జనతాపార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ పిలుపు మేరకు సోమవారం భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ కుటుంబాన్ని కించపరుస్తూ మోడీకి కుటుంబమే లేదని వ్యాఖ్యలకు నిరసనగా నేను మోది కుటుంబమే అనే నినాదంతో మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో నిరసన కార్యక్రమం బిజెపి పట్టణ శ్రేణులు చేపట్టారు.ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి బోయిని హరికృష్ణ మాట్లాడుతూ భారతదేశ ఉన్నతిని ప్రపంచదేశాలకు చాటిచెప్పు గత 9సంవత్సరాలనుండి ఏ ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా,తన తల్లి చనిపోతే కూడా కర్య కార్యక్రమాలు చేసి తన దుఃఖాన్ని దిగమింగుకుని ప్రజల కోసం,దేశ శ్రేయస్సు కోసం తన కర్తవ్యాన్ని నిర్వహించిన వ్యక్తిని విమర్శించడం తగదని అన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల అసెంబ్లీ కన్వీనర్ తోట మల్లికార్జున్, సీనియర్ నాయకులు కర్రె లచ్చన్న, గాజుల ప్రభాకర్, కాశెట్టి నాగేశ్వరరావు, బుద్ధారం రాజమౌళి, కంకణాల సతీష్, అమీర్ శెట్టి రాజు, పల్లె రాకేష్, రాకేష్ రెన్వా, దుర్గాప్రసాద్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పెండింగ్ బిల్లులు, వేతనాలు విడుదల చేయాలి

**నిర్మల్ మార్చి 11, సూర్య మేజర్ న్యూస్**

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ డిమాండ్ చేశారు.సోమవారం నిర్మల్ లోని కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు నిరసన చేపట్టారు. గత 9నెలల నుంచి కోడిగుడ్ల బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా కార్యదర్శి రాధా, లక్ష్మి, తదితరులు ఉన్నారు.



# ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులతో డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు ప్రారంభం

**సోన్, మార్చి 11 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా 15 లక్షలతో మురికి కాలువలు ,సిసి రోడ్ల పనులు ప్రారంభించిన మండల వైస్ ఎంపీపీ అంకుల నాగయ్య. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి రాజమల్లు,అంకుల నాగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా గ్రామాలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని , గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని, నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి కృషిని మర్చిపోలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, బిజెపి నాయకులు అంకం శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి భూపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గడ్డం స్వామి, నాయకులు జంగం రాజేశ్వర్, బట్టు పోశెట్టి, జంగం సురేందర్, ఉపాధి హామీ సిబ్బంది టీఏ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



# మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అవాకులు చేవాకులు పేలుతున్నారు

## - ఇండియా కూటమి నేతల వ్యాఖ్యలకు నిరసన

**లక్షెట్టిపేట,మార్చి 11 , సూర్య మేజర్ న్యూస్**

మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అవాకులు. చేవాకులు పేలుతున్నారు బీజేపీ పట్టణ అధ్యక్షులు వీరమళ్ళ హరిగోపాల్ పేర్కొన్నారు. సోమవారం మోదీకి కుటుంబం లేదని అవహేళన చేస్తూ మాట్లాడిన కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి నేతలు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే, లాలూ ప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పట్టణ,మండలం కార్యకర్తలతో కలిసి అయన స్థానిక ఉత్కూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అవాకులు, చేవాకులు పేలుతున్నారని అయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వీరమల్ల హరిగోపాలరావు,



మండల అధ్యక్షులు బొప్పు కిషన్, సీనియర్ నాయకులు రమేష్ జెన్, నరేష్ జైన్, ముస్కాన్ గంగన్న, కానగంటి మల్లయ్య, మోట పలుకులు సతీష్ ఎంబడి శ్రీనివాస్, కోమాకుల రవి, సమ రమణ, చిన్నయ్య,రాజమౌళి, వేణుగోపాల్,లక్ష్మణ్,సుధాకర్, ఆనంద్, బాణాలరత్నం,రాకేష్, రవి,కోటగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ప్రమాదకరంగా మారిన రోడ్డుపై పోసిన డ్రైనేజీ మట్టి

**సోన్, మార్చి 11 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని జాఫ్రాపూర్ గ్రామం నుండి మాదాపూర్ వెళ్లే మట్టి రోడ్డుపై గుంతలో డ్రైనేజీ మట్టిని పోయడం వల్ల ప్రయాణికులకు ప్రమాదకరంగా మారిందని పలువురు ప్రయాణికులు అన్నారు. జాఫ్రాపూర్ నుండి మాదాపూర్ కు వెళ్లే మట్టి రోడ్డులో చెరువు నీరు పారడం వల్ల రోడ్డుపై గుంతగా ఏర్పడింది. రోడ్డుపై గల గుంతలో జాఫ్రాపూర్ గ్రామంలో డ్రైనేజీ నుండి తీసిన మట్టిని పోయడంతో, బురదగా మారింది.గుంతలో పోసిన మట్టిని చదును చేయకపోవడం వల్ల, మాదాపూర్ నుండి జాఫ్రాపూర్ మీదుగా నిర్మల్ వెళ్లే ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందికరంగా మారి, ప్రమాదం జరిగే అవకాశం



ఉందని ప్రయాణికులు తెలిపారు. ఇకనైనా జాఫ్రాపూర్ గ్రామాధికారులు గమనించి గుంతలో పోసిన డ్రైనేజీ మట్టిని చదును చేయించి, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని పలువురు ప్రయాణికులు అంటున్నారు.

# అవినీతి ఆరోపణలను ఎదుర్కొన్న అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని కార్యకర్తల నిరసన




**సోన్, మార్చి 11 ,సూర్య మేజర్ న్యూస్:**

అవినీతిపరుడు భూ కబ్జాదారుడు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డినీ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిర్మల్ నియోజకవర్గంలో ఎన్నో అవినీతి ఆరోపణలను ఎదుర్కొన్న, అలాగే నిర్మల్ పరిసర ప్రాంతాలలో భూ కబ్జాలకు పాల్పడిన అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని, తన యొక్క అవినీతి పనులను,భూ కబ్జాలను కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీకి రావడానికి పన్నాగం పన్నుతున్నాడన్నారు. అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తన సొంత లాభం కొరకు, ఎన్నో పార్టీలు మారిన వ్యక్తి అని అన్నారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ నిర్మల్ నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని, ఆయన కుటుంబ సభ్యులకు, బిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే పనులు చేశాడని, పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు ఎలాంటి పనులు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ జెండాను మోసి, ప్రభుత్వాన్ని తీసుకొచ్చామని, ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ జెండాను మోసిన కార్యకర్తలకు అండగా ఉంటూ, ఇంద్రకరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటే, కాంగ్రెస్ కార్యకర్తలు అనగదొక్కబడతారని అన్నారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై దుర్భాషలాడిన, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క లకు తమ ఆవేదనను, విన్నపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మధుకర్, గడ్డం నర్సారెడ్డి, రాజ నరసింహారెడ్డి, నక్కల నర్సారెడ్డి, బొప్పారం నర్సారెడ్డి, సాయన్న, లింగన్న, గడ్డం స్వామి, బొడ్డు లక్ష్మణ్, గంగాధర్,గౌస్, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒకేసారి మూడు దేవాలయాల్లో హుండీలు పగలగొట్టి సొత్తును ఎత్తుకెళ్లిన దొంగలు

**రామకృష్ణాపూర్, మార్చి 11, సూర్య మేజర్ న్యూస్**





రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు అంగడి బజార్ రాజరాజేశ్వరి స్వామి ఆలయం,ఏ జోన్ వెంకటేశ్వర స్వామి ఆలయం, రైల్వే స్టేషన్ మహంకాళి ఆలయంలో గుర్తుతెలియని దొంగలు పడి ఆలయాలలోని ఉండి పగలగొట్టి సుమారు 15 వేల రూపాయల సొత్తును ఎత్తుకెళ్లినట్లు రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు తొందరలోనే ఈ దొంగలను పట్టుకుంటామని ఆయన తెలియజేశారు, మార్చి 5 సోమవారం రాత్రి పెద్దమ్మ తల్లి వైన్ షాపులో దొంగలు పడి సుమారు 63000 వేల సొత్తు ఎత్తుకెళ్లారు. వరుస దొంగతనాలతో పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఎప్పుడు ఎక్కడ దొంగలు పడతారో అని ప్రజలు గజగజ వణుకుతున్నారు. పోలీసులు రాత్రివేళ పెట్రోలింగ్ పెంచి దొంగతనాలు జరగకుండా చూడాలని పట్టణ ప్రజలు పోలీసు వారిని వేడుకుంటున్నారు.



# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా సంరక్షణ చర్యలు చేపట్టండి

## కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్

**మందమర్రి టౌన్, మార్చి 11, సూర్య మేజర్ న్యూస్.**

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మందమర్రి మండలంలోని గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్య తలెత్తకుండా సంరక్షణ చర్యలు చేపడుతూ సురక్షిత నీటిని సరఫరా చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్ ప్రజావాణిలో కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల తహశీల్దార్ కే చంద్రశేఖర్, ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్, ఎంపీఓ బీరయ్య లకు ధరకాస్తు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పూర్తిగా వేసవి కాలం మొదలు కాకముందే పలు గ్రామాల్లోని ప్రజలు త్రాగు నీటి కోసం తంటాలు పడుతున్నారని, మండలంలోని అందుగులపేట, పులిమడుగు, బొక్కలగుట్ట గ్రామపంచాయతీలలో మిషన్ భగీరథ ఇంటింటి నల్ల కనెక్షన్ నీరు చాలా కాలంగా రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ ప్రాంత ప్రజలకు నీటి సమస్య తీవ్రంగా ఉన్నందున సంబంధిత అధికారులు వెంటనే మిషన్ భగీరథ పైపులైన్ లకు మరమ్మతులు చేసి, ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగుంట రాజయ్య, కార్తీక్, శేఖర్, సురేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపన్నులు వందశాతం వసూలు పూర్తి చేయాలి మున్సిపల్ అధికారులకు ఆదేశం - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**నిర్మల్ మార్చి 11, సూర్య మేజర్ న్యూస్**

ఇంటిపన్ను వసూలును వందశాతం పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ శాఖపై అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి ఆయన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలలో వందశాతం ఇంటి పన్ను వసూలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని నిర్మల్, బైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, వాణిజ్య సముదాయాలు, అలాగే ఇంటిపన్నును వందశాతం వసూలు చేయాలనీ సూచించారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు పన్ను చెల్లించని యజమానులకు నోటీసులు జారీచేసి సీజ్ చేయాలని అన్నారు. అలాగే వేసవి నేపథ్యం లో పట్టణ ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుచర్యలుచేపట్టాలని సూచించారు. అవసరమైన చోట ట్యాంకర్ ల ద్వారా నీటిని సరఫరా చేయాలనీ ఆదేశించారు. పారిశుధ్యకార్యక్రమాలు నిరంతరంనిర్వహించాలన్నారు. పట్టణాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తొలగించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నూతన లేఅవుట్లకు, భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరీ చేయాలనీ ఆదేశించారు. అనంతరం మున్సిపాలిటీల వారీగా పన్ను వసూలు, ఇతర అంశాల పై చర్చించారు. ఈ సమావేశంలో నిర్మల్,బైంసా, ఖానాపూర్ కమిషనర్లు సివిఎన్ రాజు, వెంకటేశ్వర్ రావు, మనోహర్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులు అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్



**నిర్మల్ మార్చి 11, సూర్య మేజర్ న్యూస్**
ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన వేతనాలు,బిల్లులను వెంటనే కార్మికులకు చెల్లించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. కడెం మండలం మైసంపేట్ ను కొత్త మద్దిపడగ గ్రామపంచాయితీలో కలపకుండా, ప్రత్యేక గ్రామ పంచాయితీగా ఉంచాలని గ్రామస్తులు ఆర్జీ సమర్పించారు. ధరణి, రెవెన్యూ, కొత్త రేషన్ కార్డులు, ఫించన్లు, భూ సమస్యల వంటి అంశాలపై ఫిర్యాదులు అధికంగా వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్,డీ.ఆర్ఓగంగయ్య,డీ.ఆర్డీ.ఓ విజయలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ రాజు,వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోల్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్, క్లీనర్ల సమస్యలను పరిష్కరించండి

**మందమర్రి టౌన్, మార్చి 11, సూర్య మేజర్ న్యూస్.**
సింగరేణి సంస్థ అభివృద్ధి చెందడంలో సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ లారీ డ్రైవర్స్, క్లీనర్స్ అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ల, క్లీనర్ల వేతనాలు పెంచాలని సింగరేణి కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బెల్లంపల్లి డివిజన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి పౌల్ లు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఏఐటీయూసి కార్యాలయంలో నిర్వహించిన యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ ఏరియాలలో పనిచేస్తున్న కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల వేతనాలు డ్రైవర్లకు 32వేలు, క్లీనర్లకు 18వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి బొగ్గును రవాణా చేస్తూ, సింగరేణికి పరోక్షంగా సేవ చేస్తూ, సింగరేణి అభివృద్ధి చెందడంలోనూ, సంస్థకు లాభాలు రావడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్న కోల్ ట్రాన్స్ పోర్ట్ కార్మికులు గత అనేక సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలు పొందుతున్నారని తెలిపారు. కానీ వారికి కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం వలన వారు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు ప్రతినెల 10వ తేదీ లోపు బ్యాంకుల ద్వారా వేతనాలు చెల్లించాలని, ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 20లక్ష రూపాయల భీమా కల్పించాలని, 8గంటల పని విధానం అమలు చేయాలని, బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి క్యాంటీన్ సౌకర్యం కల్పించాలన్నారు. లేని పక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బొబ్బెర రవి, జనార్ధన్, ఎస్కె షంషీర్, కిరణ్ కుమార్,మద్దిరెడ్డి,తిరుపతి,అంకుష్ తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక సంఘం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తాం- వాసిరెడ్డి సీతారామయ్య

**- కేకే 5 గని ఇంచార్జ్‌గా కంది శ్రీనివాస్**
**- గని ఫిట్ కార్యదర్శిగా గాండ్ల సంపత్ ఎన్నిక**





**మందమర్రి టౌన్, మార్చి 11, సూర్య మేజర్ న్యూస్.**
గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సింగరేణి కార్మికులు మా పై నమ్మకంతో ఏఐటీయూసి ని గెలిపించినందుకు కార్మికుల సంక్షేమానికి పాటుపడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి) రాష్ట్ర అధ్యక్షుడు, జెబిసిసిఐ ఏఐటీయూసి పర్మినెంట్ సభ్యుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. ఆదివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం అధ్యక్షతన ఏరియాలోని కేకే 5గని నూతన ఫిట్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి సీతారామయ్య ముఖ్య అతిగా హాజరై మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ఫిట్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన వాగ్దానం మేరకు కార్మికులు సంక్షేమం కోసం, యూనియన్ బలోపేతానికి కమిటీ సభ్యులు నిరంతరం శ్రమించాలని కోరారు. కార్మికులు సిఎంపిఎఫ్ రుణాల విషయంలో చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఏఐటీయూసి కృషి వల్ల సమస్య పరిష్కారం అయిందని, మరో నెల రోజుల్లో దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడతాయని సిఎంపిఎఫ్ పూర్తిగా ఆన్లైన్ లోకి మారుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏరియాలోని కేకే 5 గని ఏఐటీయూసి నూతన ఫిట్ కంపెనీ ఎన్నుకోగా, గని ఇంచార్జ్ గా కంది శ్రీనివాస్, ఫిట్ ఉపాధ్యక్షుడిగా గోవిందుల రమేష్, ఫిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, అసిస్టెంట్ కార్యదర్శిగా ప్రేమ్ లాల్, కమిటీ సభ్యులుగా 18 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు యూనియన్లో చేరగా వారికి ఆయన యూనియన్ కండువాలు కప్పి సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద్దపల్లి బానయ్య, కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు జెట్టి మల్లయ్య, యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీల్వాయి ఎస్సైగా బాధ్యతలు స్వీకరణ

**వేములపల్లి, సూర్య మేజర్ న్యూస్ :** నీల్వాయి నూతన ఎస్సైగా శ్యామ్ పటేల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పని చేసిన ఎస్సై సుబ్బారావు బదిలీపై రామగుండం వెళ్లగా, శ్యామ్ పటేల్ నెన్నెల నుండి బదిలీపై నీల్వాయి రావడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో లా అండ్ ఆర్డర్ కోసం ప్రజలందరూ సహకరించాలని,ప్రజల క్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తామని శాంతియుత వాతావరణం నెలకొల్పుటలో ప్రజలు పోలీసులు సమన్వయంతో వెళ్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని నిర్లక్ష్యం చేస్తూ అలాంటి కార్యక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదు.సిఐ శశిధర్ రెడ్డి



**మందమర్రి టౌన్, మార్చి 11, సూర్య మేజర్ న్యూస్.**
రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అల్లర్లు గొడవలు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానిత షీటర్లను మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ, అనుమానిత షీటర్లకు సిఐ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రౌడీ, అనుమానిత షీటర్ల నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం, స్థితిగతులను, నేర ప్రవృత్తి వైపు రావడానికి ప్రేరేపించిన పరిస్థితులను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిఐ మాట్లాడుతూ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, అనుమానిత షీటర్ల కార్యకలాపాలు పోలీసు నిఘాలో ఉన్నాయని, చట్టం నుండి ఎవరు తప్పించుకోలేరని, తమ నేర ప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ఫోరెన్సిక్ మాడ్యూల్స్, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతుల పురోగతితో నేరస్తులు చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యమని, ఏ నేరం చేసిన పోలీసులు ట్రాక్ చేస్తారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని సూచించారు. నేరస్తులు తమ అకృత్యాలు పునరావృతం కాకుండా సరైన మార్గదర్శకత్వంతో వారి ఆలోచన విధానంలో మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని, మొండిగా తమ పాత పద్దతులు వదులుకోని వారి వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (పిడి యాక్ట్) నమోదు చేయడానికి సైతం వెనకాడబోమన్నారు. నేరం చేసే ముందు రౌడీ, అనుమానిత షీటర్లు వారి భవిష్యత్తు, వారి కుటుంబాల గురించి ఆలోచించాలని సూచించారు. మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సామాజిక అభివృద్ధికి దోహదపడినట్లయితే వారి షీట్లు తొలగించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో సర్కిల్ పరిధిలో గల రౌడీ, సస్పెక్ట్ షీటర్లు ఎటువంటి అలజడి సృష్టించకుండా మంచి ప్రవర్తన కోసం బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, ఏఎస్ఐ మల్లేశం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాల పెరుగుదలకు చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**నిర్మల్ మార్చి 11, సూర్య మేజర్ న్యూస్**
భూగర్భ జలాల పెరుగుదలకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో భూగర్భజలాలపెరుగుదల, చేపట్టవలసిన అంశాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో భూగర్భ జలాల పెరుగుదలకు గుర్తించిన మండలాల్లో అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధిక నీటి వినియోగం కలిగిన భైంసా, నిర్మల్ పట్టణం, గ్రామీణం, ముధోల్, కుంటాల, సోన్, దిలవార్ పూర్, సారంగాపూర్, లోకేశ్వరం మండలాల్లో నీటి నిల్వలు పెంచేందుకు అమృత్ సరోవర్ కార్యక్రమం కింద చెక్ డ్యామ్ ల నిర్మాణానికి శాస్త్రీయ పద్ధతుల్లో స్థలాలను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం అమలుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. చెక్ డ్యామ్ ల వద్ద వర్షపు నీటిని నిల్వ ఉంచేందుకు 'రీఛార్జి శాఫ్ట్' అనే నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సూచించారు. చెక్ డ్యామ్ ల ద్వారా వర్షపు నీటిని ఒడిసిపడితే భూగర్భ జలాలను రక్షించవచ్చని పేర్కొన్నారు. చెక్ డ్యామ్ ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భూగర్భ జల శాఖ డిడి పి. శ్రీనివాస బాబు, నీటిపారుదల శాఖ ఎస్ ఈ సుశీల కుమార్, డీ.ఆర్డీ.వో విజయలక్ష్మి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.